వాడీవేడిగా మండల సభ



మండల సభ నుంచి బయటకు వెళ్తున్న సర్పంచులు

- తీర్మానాల అమలు, సమస్యలు పరిష్కారం కాలేదని..
- సమావేశాన్ని బహిష్కరించిన సర్పంచులు
- పథకాలు అమలు చేయడంలేదని ఎంపీటీసీ సైతం..
- సభ కొనసాగించాలని ఎంపీపీ చెప్పినా.. ససేమిరా

ఓదెల: గత సర్వసభ్య సమావేశాల్లో చేసిన తీర్మానాలు అమలు కాలేదని, ప్రస్తావించిన సమస్యలు పరిష్కారం కాలేదని సర్పంచులు సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ కునారపు రేణుకదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎజెండా ప్రకారం ఏవో నాగార్జున మాట్లాడుతుండగా ఉప్పరపల్లె, హరిపురం, గోపరపల్లె, బాయమ్మపల్లె, రూపునారాయణపేట, కనగర్తి గ్రామాలకు చెందిన సర్పంచులు పల్లె ఓదెలు, గుండేటి మధు, కర్క మల్లారెడ్డి, తొల్సూరి కొమురయ్యయాదవ్, అంకం రమేశ్, కోట దామోదర్‌రెడ్డి.. చేసిన తీర్మానాలు అమలు చేయలేదని, సమస్యలు పరిష్కారం కాలేదని సభను బహిష్కరించారు. సభను కొనసాగించాలని, అధికారులు మాట్లాడిన తర్వాత ప్రశ్నించాలని ఎంపీపీ సూచించినా సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. కొలనూర్ ఎంపీటీసీ కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్న పథకాలు అమలు కాలేదని ఆయన కూడా సభ నుంచి బయటకు వెళ్లారు. పశువైద్యాధికారి కుమారస్వామి మాట్లాడుతూ పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్నామని తెలిపారు. మడక ఎంపీటీసీ నోముల పద్మావతి మాట్లాడుతూ పశువైద్యశాలకు పక్కాభవనం లేదని, డాక్టర్ లేరని సభ దృష్టికి తీసుకువచ్చారు. శానగొండ ఎంపీటీసీ జీల తిరుపతి మాట్లాడుతూ ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన మత్తడికి మరమ్మతు చేయాలని కోరారు. ఆయుర్వేద డాక్టర్ కమలాకుమారి మాట్లాడుతూ గ్రామాల్లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్యసేవలు అందజేస్తామన్నారు. ఎంఈవో ఆరెపల్లి రాజన్న మాట్లాడుతూ మండలంలో మనఊరు మనబడి పథకం కింద అభివృద్ధి పనులు పూర్తయినట్లు పేర్కొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు అండగా ఉన్నాయన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు జిల్లాలో అగ్రగామిగా నిలిచాయన్నారు. రుణమాఫీ అమలు చేయడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గంట రాములుయాదవ్, ఎంపీడీవో జి.సత్తయ్య, ఏఈఈలు సమ్మిరెడ్డి, స్రవంతి, హార్టికల్చర్ ఏఈఈ జ్యోతి, మోహన్‌నాయక్, రాజమల్లు, శివరాజన్, ఏవో నాగార్జున, మండల కోఆప్షన్ మెంబర్ షాహిత్ అలీ పాల్గొన్నారు.

క్లుప్తంగా

కల్వర్టు నిర్మించాలి



వినతిపత్రం ఇస్తున్న నాయికులు

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డు సాయినగర్ కాలనీలో నూతన కల్వర్టును వెంటనే నిర్మించాలని కోరుతూ నాయకులు, ప్రజాప్రతినిధులు గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. డ్రైనేజీ నిర్మాణాలతో పాటు సాయి నగర్‌కాలనీలో నూతనంగా పెద్దకల్వర్టు నిర్మించి నీటి ప్రవాహాన్ని పంపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతరమేశ్, కమిషనర్లకు వినతి పత్రాలు అందజేశారు. ఎంపీపీ బాలాజీరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ మోహన్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు, యువనేత పురం రమణ, జూలూరి అశోక్, ఆరెపల్లి రాజయ్య, రాజేశ్ ఉన్నారు.

ఎల్‌వోసీ చెక్కు అందజేత

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లికి చెందిన రజితకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు గురువారం రూ.1.50లక్షల విలువ గల ఎల్‌వోసీ చెక్కు అందజేశారు. రజిత కిడ్నీకి సంబంధించిన వ్యాధితో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. వైద్యఖర్చుల కోసం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబునుఖాశ్రయించగా ఆయన ముందస్తుగా ఎల్‌వోసీ చెక్కు అందించారు.

పెద్దపల్లి ఎంపీ సీటు స్థానికులకే ఇవ్వాలి



మాట్లాడుతున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని స్థానిక దళిత మాదిగలకే కేటాయించాలని బీజేపీ నాయకుడు పల్లె సదానందం కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో దళిత మాదిగలు 2.70లక్షల పైచిలుకు ఓటర్లున్నారని పేర్కొన్నారు. బీజేపీ అధిష్ఠానం సర్వే నిర్వహించి స్థానికంగా ఉన్న దళిత మాదిగలకే పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తే విజయం సాధించడం ఖాయమని దళిత మోర్చా నాయకులు అన్నారు. 20న పెద్దపల్లిలో నిర్వహించే అఖిల పక్ష మాదిగ ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. నాయకులు ఆనంద్ తదితరులు ఉన్నారు.

అవయవదానంపై అవగాహన



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బాధ్యులు

పెద్దపల్లిరూరల్: అవయవదానాలపై అపోహలు వద్దని, అవయవదానం ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భీష్మాచారి అన్నారు. పెద్దపల్లిలో అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించేలా ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. డాక్టర్ రమాదేవి, డాక్టర్ రవీందర్, సదాశయ ఫౌండేషన్ సభ్యులు పృధ్వీరాజ్‌తో పాటు ప్రమోద్, గోల్కొండ అరవిందరెడ్డి, బత్తిని అనిల్‌కుమార్, సంగీత, భవాని, సాగర్, అక్షిత, షాలిని, మమత, అమూల్య పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సోమారపు లావణ్య

రామగుండం: మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని గౌతమి రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు అధ్యక్షురాలు సోమారపు లావణ్య అన్నారు. ఈ మేరకు గురువారం రామగుండం పట్టణంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. 40రోజుల శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఔత్సాహికులైన మహిళలు ధ్రువీకరణ పత్రం ఆధారంగా ట్రస్టు ద్వారా రుణం పొంది స్వయం ఉపాధి కింద టైలరింగ్ షాపు ఏర్పాటు చేసుకునేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మహిళలు బి.సుజాత, ఇమ్మడిశెట్టి సంధ్యరాణి, రమాదేవి, లలిత, రాజేశ్వరి, సోమారపు అరుణ్, సంపంగి శ్రీనివాస్, బాణాల శ్రీధర్, ఎత్తరి కుమార్, హన్మంతు, తూండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ



సుల్తానాబాద్: మాత్రలు వేస్తున్న వైద్యులు



ధర్మారం: ఎంపీడీవోకు మాత్ర వేస్తున్న వైద్యురాలు



మంథని: మాత్రలు వేస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్

సుల్తానాబాద్: పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల్లో నట్టల నివారణకు గురువారం నులిపురుగు నివారణ మాత్రలను పంపిణీ చేసినట్లు పల్లె దవాఖాన డాక్టర్ ఉదయ్ తెలిపారు.

ఎంపీడీవోకు మాత్రలు..

ధర్మారం: మండలంలోని మేడారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రలు పంపిణీ చేశారు. మేడారం బాలికల గురుకుల విద్యాలయంలో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేస్తుండగా కార్యక్రమం పర్యవేక్షణకు వెళ్లిన ఎంపీడీవో జయశీలకు వైద్యాధికారి సుష్మిత నులి పురుగుల నివారణ మాత్ర వేశారు. ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పుస్కూరి జితేందర్‌రావు పాల్గొన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు పెద్దాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, ఎంపీడీవో వేణుగోపాలరావు, మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి, ఎంపీవో కిరణ్, ఉపసర్పంచ్ మహేశ్, హెచ్‌వీ వసంత ఉన్నారు.

కమాన్‌పూర్(మంథని): మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి పంపిణీ చేశారు. మండలంలోని బేగంపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం కళాశాలలో క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులకు మాత్రలు వేశారు.

రామగుండం: రామగుండం పట్టణ పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులకు గురువారం నులిపురుగు నివారణ మాత్రలను పంపిణీ చేశారు.

కమాన్‌పూర్: కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో గురువారం 1నుంచి 19 ఏళ్ల వయస్సు గల పిల్లలకు ప్రభుత్వ పీహెచ్‌సీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మాత్రలను పంపిణీ చేశారు.

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వెన్నంపల్లి జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ జట్టి దేవేందర్, వైద్యాధికారి డాక్టర్ మమత పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలోని ఎలిగేడు, ధూళికట్ట, సుల్తాన్‌పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో ఎంపీపీ తానిపర్తి స్రవంతి, జడ్పీవైస్ చైర్‌పర్సన్ మండిగ రేణుక విద్యార్థులకు నివారణ మాత్రలు వేశారు.

మంథని: మంథని డివిజన్‌లో పిల్లలకు మాత్రలు పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్ వీకే రవి పాల్గొన్నారు. నాగారం ప్రభుత్వ పాథమిక పాఠశాలలో సర్పంచ్ బూడిద మల్లేశ్, దుబ్బపల్లిలో సర్పంచ్ నరేశ్‌రావు మాత్రలు పంపిణీ చేశారు.

ఓదెల: ఓదెలలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఎంపీపీ కునారపు రేణుకదేవి ఆధ్వర్యంలో అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం



మంజూరు పత్రం అందజేస్తున్న రఘువీర్‌సింగ్

జూలపల్లి: అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ అన్నారు. మండలంలోని వెంకట్రావుపల్లె యాదవ సంఘ భవనంపై నుంచి ఉన్న 11 కేవీ కరెంటు వైర్లను తొలగించేందుకు మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సహకారంతో రూ.2,12,238 నిధుల మంజూరు పత్రాన్ని ఆయన అందజేశారు. సంఘం సభ్యులు రేషవేని సతీశ్, కొమ్మ సంతు, మంద స్వామి, మల్లయ్య, నాయకులు దుగ్యాల వెంకట్రావు, కొమ్మ భూమయ్య, మచ్చ యాదగిరి, తిరుపతి, ఆశాలు, తువ్వ లచ్చయ్య ఉన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

కాల్వశ్రీరాంపూర్: సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా ప్రభుత్వం జీపీ కార్మికుల శ్రమదోపిడీకి పాల్పడుతోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు, బీజేపీ జిల్లా నాయకడు ఏగోళపు సదయ్యగౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మంద రాజేందర్ ఆరోపించారు. కాల్వశ్రీరాంపూర్‌లో గురువారం జీపీ కార్మికుల దీక్షకు వారు మద్దతు తెలిపారు.

జూలపల్లి: పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది.

పాలకుర్తి: పంచాయతీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేశోరాం కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య అన్నారు. గురువారం పాలకుర్తి మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించి సంఘీభావం ప్రకటించారు. కార్మికులకు సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు.

ఓదెల: మాజీ ఎంపీటీసీ ఆవుల ముక్తేశ్వర్ ఆధ్వర్యంలో కార్మికులకు పండ్లు పంపిణీ చేసి సమ్మెకు మద్దతు తెలిపారు. కార్మికులు సత్యం, నాగయ్య, రంజిత్, బ్రహ్మచారి, నరేశ్, కుమార్ పాల్గొన్నారు.

ఎలిగేడు: మండల కేంద్రంలో జీపీ ఉద్యోగ, కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. జీపీ ఉద్యోగ, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల లచ్చయ్య, కార్యదర్శి ఎండీ.ఖాజ, కవ్వంపల్లి దేవయ్య, మండల అధ్యక్షుడు తీట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

పాలకుర్తి: పాలకుర్తి తహసీల్దార్‌గా ఎం.జ్యోతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు తహసీల్దార్‌గా పనిచేసిన ఉమాశంకర్ వేరే జిల్లాకు బదిలీ కాగా మంచిర్యాల జిల్లా నస్పూర్ మండల తహసీల్దార్‌గా పనిచేసిన జ్యోతి పాలకుర్తి తహసీల్దార్‌గా నియమితులయ్యారు.

✦ఎమ్మెల్యేను కలిసిన తహసీల్దార్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజ్‌కుమార్ గురువారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

మంథని: మంథని మండల తహసీల్దార్‌గా డి.రాజయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ప్రకాష్ కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లారు.

రామగుండం: రామగుండం తహసీల్దార్‌గా కె.కుమారస్వామి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.

ఓదెల: మండల తహసీల్దార్‌గా యాకయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు పనిచేసిన తహసీల్దార్ రమేశ్ మంచిర్యాల జిల్లా కేంద్రానికి బదిలీ అయ్యారు.

ఎలిగేడు: మండల తహసీల్దార్‌గా జె.స్వర్ణ గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఎలిగేడు తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన నాగరాజమ్మ సిద్దిపేట డిప్యూటీ కలెక్టర్‌గా ప్రమోషన్‌పై వెళ్లారు.

✦మొక్కలు నాటిన కౌన్సిలర్

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులోని సుగ్లాంపల్లి శ్మశానవాటికకు వెళ్లే దారిలో ఒకటో వార్డు కౌన్సిలర్ పసెడ్ల మమత-సంపత్ గురువారం మొక్కలు నాటారు.

✦నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రాగినేడు విద్యుత్‌సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతు పనుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లి, కనగర్తి, కాసులపల్లి, అందుగులపల్లి, రాగినేడు, కుర్మపల్లి గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

✦చెక్కు అందజేత

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన తాళ్ల లక్ష్మీనారాయణగౌడ్ అనే గీతకార్మికుడికి గురువారం ప్రభుత్వం పరిహారం కింద మంజూరు చేసిన రూ.15వేల చెక్కును సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్, కొయ్యడ సతీశ్ అందించారు. లక్ష్మీనారాయణగౌడ్ కొన్నిరోజుల క్రితం తాటిచెట్టుపై నుంచి పడి గాయపడ్డాడు. దీంతో ప్రభుత్వం సాయం అందించిందని పేర్కొన్నారు. నాయకులు సతీశ్, తిరుపతి ఉన్నారు.

✦ఎస్సీ వర్గీకరణకు పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించాలి

మంథని: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కలువల శరత్ డిమాండ్ చేశారు. మంథనిలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు మంద రవికుమార్, మంథని సామ్యెల్, బచ్చని రజనీకాంత్, మంథని చందు, గాడెపు బానేష్, కల్లూరి ఓదమ్మ, సింగారపు సుధాకర్ ఉన్నారు.


✦సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన కందుల స్వప్నకు రూ.20వేలు, మేరుగు ఓదెలుకు 11ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం ఎంపీపీ లక్ష్మి పంపిణీ చేశారు.

✦మట్టి తరలిస్తున్న వాహనాలు సీజ్

ఎలిగేడు: మండలంలోని శివపల్లి శివారు గుట్ట నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న ఒక జేసీబీ, రెండు మినీ టిప్పర్లను గురువారం సీజ్ చేసినట్లు తహసీల్దార్ జె.స్వర్ణ తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టి తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గ్రామాల్లో అధికారుల బృందం పర్యటన



పరిశీలిస్తున్న అధికారులు

మంథని: మండలంలోని ఆయా గ్రామాల్లో వివిధ శాఖల అధికారులు గురువారం పర్యటించారు. మండలంలోని సూరయ్యపల్లి, రచ్చపల్లి, ఖానాపూర్, గుమునూరు, నగరంపల్లి గ్రామపంచాయతీల్లో ఇటీవల వరదలు, వర్షాలతో పారిశుధ్య పనులు, డ్రైనేజీ నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్స్‌లో ఎరువుల తయారీ, హరితహారం మొక్కలు ఇతర పనులు పరిశీలించారు. డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపీడీవో రమేశ్ ఉన్నారు.

టీచర్లకు తొలిమెట్టు శిక్షణ తరగతులు

కాల్వశ్రీరాంపూర్: విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసేందుకు తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో రాజయ్య అన్నారు. ఎంఆర్‌సీ భవనంలో గురువారం శిక్షణతరగతులు నిర్వహించారు.

రౌడీషీటర్లు హద్దుమీరితే కఠిన చర్యలు



మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాసరావు

గోదావరిఖని: రౌడీషీటర్లు హద్దుమీరితే కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లను గురువారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ రౌడీషీటర్లు ఎలాంటి నేరాలకు పాల్పడకుండా వ్యక్తిగత పనులకు పరిమితం కావాలన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, భూవివాదాల్లో తలదూర్చడం, గొడవలు పెట్టుకోవడం, బెదిరించడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే పీడీయాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు. రౌడీషీట్ ఓపెన్ చేసిన ప్రతి ఒక్కరి మీద నిఘా ఉంచి, ఎప్పటికప్పుడు కదలికలను పరిశీలిస్తామన్నారు. వన్‌టౌన్ సీఐలు ప్రమోద్‌రావు, రెండోసీఐ ప్రసాదరావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి



మాట్లాడుతున్న కార్పొరేటర్ రాజ్‌కుమార్

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని కళ్యాణ్‌నగర్‌లో గురువారం తల్లిపాల వారోత్సవాలపై మగువ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 42వ డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్‌కుమార్ మాట్లాడారు. పుట్టిన బిడ్డకు తప్పకుండా ముర్రుపాలు పట్టించాలని సూచించారు. మగువ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ కేటీవై లక్ష్మీవాణి, జనరల్ సెక్రటరీ సునీత, బాల మీనాక్షి, ఏఎన్ఎం స్వప్న, అంగన్వాడీ టీచర్లు ఉమారాణి, వాణి, ఆర్పీలు పద్మ, శ్రీకళ పాల్గొన్నారు.

గ్రామాల్లో వారోత్సవాలు

ఎలిగేడు: తల్లి పాలే బిడ్డకు శ్రీరామ రక్ష అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సూర్యకళ అన్నారు. గురువారం మండలంలోని ముప్పిరితోట, ర్యాకల్‌దేవుపల్లి గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సర్పంచ్‌లు ఐలయ్య, విజయేందర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు ఓదేశ్వరి, పద్మ, పుష్పలత పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలంలోని రంగాపూర్, కాసులపల్లి, పాలితం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాలలో ఉండే పోషక విలువలపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్ప, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వరద బాధితులకు విద్యార్థుల చేయూత



విద్యార్థులు సేకరించిన బియ్యం

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీలోని స్పందన మోడల్ స్కూల్ విద్యార్థులు వరద బాధితులకు చేయూతనందించారు. ఇటీవల భారీ వర్షాలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మోరంచపల్లి గ్రామం వరదలో మునిగిపోవడంతో గ్రామ ప్రజల పడుతున్న ఇబ్బందులను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. సాయం చేయాలని తెలపగా వెంటనే స్పందించి విద్యార్థులు ప్రతి ఒక్కరూ వారి ఇళ్ల నుంచి చుట్టుపక్కల వారి నుంచి సేకరించిన 12 క్వింటాళ్ల బియ్యాన్ని వరద బాధితులకు గోదావరిఖని టూటౌన్ సీఐ వేణుగోపాల్ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులను సీఐ అభినందించారు. హెచ్ఎం రవీందర్, కరస్పాండెంట్ ఓదెలు యాదవ్ ఉన్నారు.

రూ.100కోట్లతో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలి



వినతిపత్రం ఇస్తున్న బీఎస్పీ నాయకులు

జ్యోతినగర్: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రూ.100కోట్లతో ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం వెంటనే చేపట్టాలని బీఎస్పీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి గోలివాడ ప్రసన్నకుమార్ డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ రామగుండం కృష్ణానగర్‌లోని ఈఎస్ఐసీ బ్రాంచి కార్యాలయంలోని డాక్టర్‌కు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికుల వైద్య సదుపాయం కోసం రూ.100కోట్లతో, 100 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కేంద్ర కార్మిక శాఖ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి ఏళ్లు గడుస్తున్నా.. ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమన్నారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం 100 పడకల ఆస్పత్రి నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.రాజనర్సయ్య, నియోజకవర్గ అధ్యక్షులు కాసిపేట స్వామి, జినుక ఉదయ్, నాయకులు గద్దల శ్రీనివాస్, నరేశ్ పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్



పెద్దపల్లిరూరల్: క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే

పెద్దపల్లిరూరల్: రాష్ట్రంలో అనేక రైతుసంక్షేమ పథకాల అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ రైతు బాంధవుడు అని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. స్థానిక బస్టాండ్ వద్ద సీఎం చిత్రపటానికి ఎమ్మెల్యే, మార్కెట్‌కమిటీ చైర్మన్ జడల సురేందర్ క్షీరాభిషేకం చేశారు. పెద్దపల్లి మండలం కాసులపల్లి, రాగినేడు గ్రామాల్లోనూ క్షీరాభిషేకం చేశారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు కాసర్ల అనంతరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, ఎంపీపీ బాలాజీరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు, మాజీ ఎంపీపీ రమేశ్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజకొమురయ్య, సింగిల్‌విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, రైతుసమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ దేవయ్య పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రామగిరి మండలంలో క్షీరాభిషేకం చేశారు.

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గ్రామాల్లో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ధర్మారం: మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రి ఈశ్వర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

ఎలిగేడు: మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

ఓదెల: మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ ఫొటోకు క్షీరాభిషేకం చేశారు.

మంథని: మంథనిలో బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం సుందిళ్లలోని రైతులు ప్రజాప్రతినిధులతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

జూలపల్లి: బీఆర్ఎస్ శ్రేణులు జూలపల్లిలో రైతు సమన్వయ సమితి కన్వీనర్ నాడెం మల్లారెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.

రైలెక్కిన లారీలు



ఓదెల: కాజీపేట్ నుంచి బల్లార్షా సెక్షన్ల మధ్యలో ఓదెల, కొలనూర్, పొత్కపల్లి రైల్వేస్టేషన్ల మీదుగా లారీలు ఉన్న గూడ్సురైళ్లు వెళ్లాయి. విజయవాడ నుంచి నాగపూర్‌కు సుమారు 100కు పైగా లారీలు ఉన్న గూడ్సురైళ్లు వెళ్లాయి. గురువారం కొలనూర్ రైల్వేస్టేషన్ సమీపంలో సిగ్నల్ ఇవ్వకపోవడంతో లారీలతో ఉన్న గూడ్సురైలును కొలనూర్, హరిపురం ప్రజలు, రైతులు ఆసక్తిగా తిలకించారు.